క్లుప్తంగా

జనవరి 2నుంచి రెండోవిడత జగనన్న ఆరోగ్య సురక్ష

గుడివాడరూరల్: పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలోనే ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని ఎంపీడీవో అనగాని వెంకటరమణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుంచి మండలంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జనవరి 2వ తేదీన బొమ్ములూరు సచివాలయం వద్ద, 9న మల్లాయపాలెం-1 సచివాలయం, 23న మల్లాయపాలెం-2 , 30న రామనపూడి , ఫిబ్రవరి 6న కల్వపూడి అగ్రహారం, 13న వలివర్తిపాడు, 20న దొండపాడు, 27న శేరీగొల్వేపల్లి, మార్చి 5న చౌటపల్లి, 12న లింగవరం, 19న బిళ్లపాడు సచివాలయాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

నృత్య ప్రదర్శనలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడటౌన్: అఖిల భారత నృత్యభారతి 28వ వార్షికోత్సవం సందర్భంగా ఏలూరులో ఈనెల 22, 23, 24 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి నృత్యపోటీల్లో కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని ప్రిన్సిపల్ పి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. జానపద నృత్యంలో యు.త్రినయన శ్రీజ, నేహశ్రీ ప్రథమ బహుమతి, కూచిపూడి సబ్ జూనియర్ విభాగంలో యు.త్రినయన శ్రీజ ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్స్ ఎం.సత్యారామ్, జ్యోతి, జబ్రీనా అభినందించారు.

దైవ సేవకులకు నూతన వస్త్రాలు, పాదరక్షలు పంపిణీ



పామర్రు: అంధకారంలో ఉన్న మానవాళికి వెలుగును చూపిస్తూ యేసుక్రీస్తు ఈ లోకానికి నిరీక్షణ సందేశాన్ని అందించారని ఎబినేజర్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ జి.స్పర్జన్ అన్నారు. స్థానిక పామర్రు నల్లగుంట రోడ్డులోని శాంతిని కేతన్‌లో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన సేవకులు, సువార్తికుల క్రిస్మస్ సభను గురువారం నిర్వహించారు. అనంతరం సందేశాలను అందిస్తున్న సేవకులకు, సేవకురాండ్రకు నూతన వస్త్రాలను, పాదరక్షలను క్రిస్మస్ కానుకలుగా అందజేశారు.

జనవరి 7న హిందూ ఆత్మీయ సమ్మేళనం

గుడివాడరూరల్: జనవరి 7వ తేదీన హిందూ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వాసవీ ఇంటర్నేషనల్ పరివార్ జిల్లా అధ్యక్షుడు కూరాళ్ల శ్యామ్‌సుందర్ తెలిపారు. తన కార్యాలయంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆయన పరివార్ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 7వ తేదీన బంటుమిల్లి రోడ్‌లోని తాళ్లూరి కల్యాణ మండలంలో హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా శ్రీశైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి, బ్రహ్మపథం విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచార్యులు, యోగసాధకులు, బ్రహ్మపథం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రుద్రయోగీశ్వరానందస్వామి, నవశక్తి క్షేత్రం పీఠాధిపతులు భవానీ శంకరానందస్వామి పాల్గొంటారని, విశిష్ట అతిథిగా రిటైర్ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీనారాయణ, ఆత్మీయ అతిథిగా డాక్టర్ చీకోటి ప్రవీణ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. ఈ హిందూ ఆత్మీయ సమ్మేళనంలో హిందువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గుడివాడ 23 వ వార్డులో జగనన్న ఎందుకు కావాలి

గుడివాడటౌన్: ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం 23వ వార్డులో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రభుత్వం నుంచి లబ్ధి పొంది ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత నాలుగున్నర సంవత్సరాల పాలనలో 23వ వార్డుకు చెందిన 2,769 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.8 కోట్ల 64 లక్షల 93 వేల 619, 1,032 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.4 కోట్ల 20 లక్షల 71 వేల 7, మొత్తం రూ.12 కోట్ల 85 లక్షల 64 వేల 626 లబ్ధి చేకూర్చారని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్న పాలన కావాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఐ.శ్రీనివాసులు, ఆర్ఓ విజయకుమార్ వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, వార్డు ఇన్‌చార్జ్ రఘు, సచివాలయ ఇన్‌చార్జ్‌లు వీరిశెట్టి నరసింహారావు, ఎ.కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

కలిదిండి/కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అణగారిన వర్గాలకు అరుదైన గౌరవం దక్కుతోందని, అందుకు నిదర్శనం కలిదిండి ఏఎంసీ చైర్మన్ పదవి అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ అన్నారు. కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా కొల్లాటి సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆధ్వర్యాన ఏఎంసీ ప్రాంగణంలో గురువారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథి మోపిదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయ పదవుల్లో అధిక ప్రాధాన్యం కల్పించారన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో అగ్నికుల క్షత్రియులకు ఏఎంసీ చైర్మన్ పదవిని అందించిన ఘనత వైఎస్సార్ సీపీకి దక్కుతోందన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్రటరీ వరలక్ష్మి ఏఎంసీ గౌరవాధ్యక్షునిగా ఎమ్మెల్యే డీఎన్నార్, అధ్యక్షునిగా కొల్లాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా బత్తిన కిషోర్, సభ్యులుగా ద్రోణాద్రి మహాలక్ష్మి, శీలం మార్తమ్మ, తుందూరు రమేష్, ఇలకట్ల నాగలక్ష్మి, బేతాళ మణి, మోకా నాగరాజు, మామిడిశెట్టి శివనారాయణ, పాలంకి వెంకట సత్యనారాయణ, బొంతు కనకదుర్గ, మాచర్ల నాగార్జున, పెద్దిరెడ్డి పోశమ్మ,



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏఎంసీ పాలక మండలి సభ్యులు

దేవరకొండ నాగమణి, కశిరెడ్డి ప్రసాదరావు, సర్పంచ్ మారుతీ ప్రసన్న, కొండంగి పీఏసీఎస్ అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, అడవి కృష్ణ, జెడ్పీటీసీలు బొర్రా సత్యవతి, ఈడే వెంకటేశ్వరమ్మ, ముంగర విజయనిర్మల, రాష్ట్ర హౌసింగ్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు గంటా సంధ్య, నంబూరి శ్రీదేవి, నరసాపురం మున్సిపల్ చైర్మన్ వెంకటరమణ, ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు వినయ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, నాయకులు ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, ఏసుబాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ

ఏఎంసీ ప్రమాణ స్వీకారం సందర్భంగా వేలాది మంది వైఎస్సార్ సీపీ అభిమానులు కలిదిండి హైస్కూల్ నుంచి వ్యవసాయ మార్కెట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. తీన్‌మార్ డప్పులతో యువకులు చిందులు వేశారు. నాలుగు మండలాల నుంచి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి మెటీరియల్ పంపిణీ

కూచిపూడి(మొవ్వ): పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన జగనన్న స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను గురువారం పలు గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కూచిపూడిలోని సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకట రమణ విజయలక్ష్మి చేతుల మీదగా 29 మంది విద్యార్థులకు స్ఫూర్తి మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకట శేష సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ జె.మంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలని తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి విద్యార్థులకు సూచించారు. హైస్కూల్‌లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి- భవితకు భరోసా స్టడీ మెటీరియల్‌ను గురువారం సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కూచిపూడిలో స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు



తాడంకి హైస్కూల్‌లో స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

పెన్షనర్‌లు జీవన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

పామర్రు: పెన్షనర్‌లు తమ జీవన ధ్రువీకరణ పత్రాలను డిజిటల్ పద్ధతిలో ఎస్‌టీవో కార్యాలయంలో అందజేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సంగం సుబ్బారెడ్డి, నందిపాటి నాగిరెడ్డి గురువారం తెలిపారు. స్థానిక కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్‌ను ధ్రువీకరణ పత్రంతో పాటు కార్యాలయం వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా పెన్షనర్‌లు తమ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని చెప్పారు. సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని అంకమ్మతల్లి ఆలయం ముందు రోడ్డులోకి మార్చినట్టు తెలిపారు. ఇతర వివరాలకు 93816 87923 నంబరును సంప్రదించాలని కోరారు.

ఘనంగా వెంకటేశ్వర కల్యాణ గానామృతం

పామర్రు: స్థానిక సాయినగర్‌లోని షిర్డిసాయి ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణమండపంలో మచిలీపట్నానికి చెందిన శ్రీలక్ష్మీ శ్రీనివాస మ్యూజికల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీ వెంకటేశ్వర గానామృతం కార్యక్రమం నిర్వహించారు. తమ్మా వినోద్‌రెడ్డి, కృష్ణకుమారి దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గానామృతాన్ని ఆస్వాదించారు. వెంకటేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని పాటల రూపంలో ఎంతో ఆసక్తిగా జరిపించారు. పలు రకాల ఘట్టాలను సంగీత పరంగా ఆలపిస్తూ కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులు అందరికీ స్వామి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలి

గుడివాడటౌన్: విద్యార్థి దశ నుండే నైతిక విలువలు, మానవత్వంపై అవగాహన కలిగి ఉండాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి అన్నారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గురువారం మానవత్వం, నైతిక విలువలపై 9, 10 తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా 9, 10 తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.500, ద్వితీయ రూ.300, తృతీయ రూ.200 క్యాష్ ప్రైజ్‌తో పాటు ప్రతిభ సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డి.సరస్వతి, జిల్లా అధ్యక్షుడు పీవీ శేషగిరిరావు, కార్యవర్గ సభ్యులు సీహెచ్ మోహనరావు, డి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కారుమూరి

గుడివాడటౌన్: శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. యాదవ సేవా సంఘం గుడివాడ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ యాదవ సేవా సంఘాలు సమాజంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల హనుమాబాబు యాదవ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కంభం నాగమణి, నాయకులు కె.తులసీదాస్, కె.హరిబాబు, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

మండవల్లి: మండలంలోని చింతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 65 మంది 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముంగర గోపాలకృష్ణ, సయ్యపురాజు గుర్రాజు, మెండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చింతపాడు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

క్విజ్ పోటీల్లో ఏఎన్ఎం విద్యార్థుల ప్రతిభ

పామర్రు: ఉయ్యూరు ఏపీ అండ్ ఎస్‌జీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో ఏఎన్ఎం విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎన్ఎం హైస్కూల్‌లో గురువారం విజేతలైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ఏఎన్ఎం టీమ్ సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబర్చి తృతీయ స్థానం సాధించారని అన్నారు. జట్టులో శ్రీజ చౌదరి, రుమానాఖానం, జ్యోత్స్న విజేతలుగా నిలిచి నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని సాధించారని చెప్పారు. వ్యాసరచన పోటీలలో లోకేశ్వరి ప్రోత్సాహక నగదు బహుమతిని ప్రశంసా పత్రాన్ని సాధించారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు డి.శామ్యూల్ అధ్యాపక సిబ్బంది అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.



విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడిగా రాజశేఖర్



రాజశేఖర్(ఫైల్)

గుడివాడరూరల్: గుడివాడ మండల ఎస్టీయూ ప్రాంతీయ శాఖ నూతన అధ్యక్షుడిగా వసంతవాడ రాజశేఖర్ (జెడ్పీ పాఠశాల,మోటూరు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం మండలశాఖ అధ్యక్షుడు ఎంఎస్ గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా బి.ఏసుపాదం, ప్రధాన కార్యదర్శిగా కట్టా వెంకటేశ్వరరావు, ఆర్థికశాఖ కార్యదర్శిగా డీఎస్ బాలకృష్ణ, ఉపాధ్యక్షురాలిగా ఆర్.లీలారాణి, కార్యదర్శిగా ఎం.విజయలక్ష్మి, మహిళా కౌన్సిలర్‌గా సుహాసిని, సీపీఎస్ కన్వీనర్‌గా ఎం.భారతి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా టీఎస్ రాజశేఖర్, ఎంఎస్‌వీ బోస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కౌన్సిల్ సభ్యుడు వి.జీవనప్రకాష్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పీవీఎన్‌డీ ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్మానియేలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

పమిడిముక్కల: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథక సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో విఠల్‌పాల్ తెలిపారు. మండలంలోని 25 గ్రామాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజావేదికలో చర్చించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'



యలమర్రులో జరుగుతున్న కబడ్డీ పోటీలు



పామర్రులో రసవత్తరంగా కబడ్డీ పోటీలు

గుడివాడరూరల్: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మోటూరు జెడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌తో కలసి ఎంపీపీ గురువారం పరిశీలించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్ మాట్లాడుతూ ఓటమి విజయానికి నాంది అనే విషయాన్ని ప్రతి క్రీడాకారులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు గొర్రె వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దే వెంకట రామాంజనేయులు(రాము), కొరగంటి పండు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. చౌటపల్లిలో జరుగుతున్న క్రీడా పోటీలను వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి పర్యవేక్షించారు. క్రీడాకారులకు అందుతున్న సౌకర్యాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలగలేటి రమ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సూరపనేని కళ్యాణ్, అట్లూరి గాంధీ, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు విశేష స్పందన

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలంలో ఆడుదాం ఆంధ్రా పోటీలకు విశేష స్పందన లభిస్తున్నట్లు ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు తెలిపారు. నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 12 సచివాలయాల్లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించామన్నారు. నందివాడ సచివాలయ పరిధిలో బాలురు 5 టీమ్‌లు, బాలికలు 18 టీమ్‌లు, మండల స్థాయిలో బాలికలు 57, పురుషులు 36 టీమ్‌లు, మొత్తం 93 టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఆనందంగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

పామర్రు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా జరుగుతున్నాయి. మండల కేంద్రమైన పామర్రులోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. మండల పరిధిలోని కొండిపర్రు, అడ్డాడ, కొమరవోలు సచివాలయాల పరిధిలో కబడ్డీ, షటిల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని సచివాలయ జట్లుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అప్పికట్ల జవహర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవిరెడ్డి ఆనంద్‌రెడ్డి, పీడీ నందకిషోర్, పీఈటీలు పాల్గొన్నారు.

మూడో రోజూ కొనసాగిన ఆడుదాం ఆంధ్రా

యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు హైస్కూల్‌లో మూడో రోజు జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దోసపాడు, మోపర్రు, వెంట్రప్రగడ-1, 2 సచివాలయాల్లో ఉన్న వారికి కబడ్డీ పోటీలను నిర్వహించామన్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను బయటకు తీసుకుని రావటానికి ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సాగర రాణి, పంచాయతీ కార్యదర్శి చైతన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజూ రసవత్తరంగా...

కలిదిండి: మండలంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గురువారం మూడో రోజూ 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు హోరాహోరీగా సాగాయి. కలిదిండి, కోరుకొల్లు, ఆరుతెగలపాడు, తాడినాడ, పెద్దలంక తదితర గ్రామాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ మొత్తం 70 మ్యాచ్‌లు జరిగినట్లు ఎంపీడీవో దినతేజ్ తెలిపారు. ఆరుతెగలపాడు జెడ్పీహెచ్ఎస్‌లో ఎంపీడీవో వాలీబాల్ ఆడి యువతలో ఉత్సాహం నింపారు. 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ఇన్‌చార్జ్ డి.విజయరాజు, ఈవోపీఆర్డీవో రాజారావు, పీఈటీలు మల్లేశ్వరరావు, రత్నంరాజు, కృష్ణకుమారి, లూయిస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

గుడివాడటౌన్: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజల బాధ్యత అని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. ఆమె గురువారం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈవీఎంల పనితీరుపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో 1 లక్ష 96 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారని, ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఆర్ఐ నాగబాబు, రెవెన్యూ ఉద్యోగులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

విద్యావికాస్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

గుడివాడటౌన్: ఇటీవల ఇండోనేషియాలోని బాలి నగరంలో నిర్వహించిన బాలిటెక్స్ 2023 నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ స్టాంప్ ఎగ్జిబిషన్‌లో గుడివాడ విద్యావికాస్ విద్యార్థులకు రజత పతకం వచ్చినట్లు డైరెక్టర్ ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. విజయవాడకు చెందిన మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి దేవు నరసింహారావు గురువారం విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావుకు పతకాన్ని అందజేసినట్లు తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

పామర్రు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో గురువారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యుడు చరణ్‌చందు హెచ్‌ఐవీపై, సూపర్‌వైజర్ బి.రాకేష్ టీబీ గురించి వివరించారు.

అన్నసమారాధనకు భారీ ఏర్పాట్లు

ముదినేపల్లిరూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ షష్ఠి వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం జరిగే అన్నసమారాధనకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అన్న సమారాధనకు ఏటా 50 వేల మందికి పైగా భక్తులు హాజరవుతుండగా, ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు.

వాహనాల దారి మళ్లింపు

అన్నసమారాధన నేపథ్యంలో సింగరాయపాలెం సెంటర్ మీదుగా వెళ్లే వాహనాలను శుక్రవారం దారి మళ్లిస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ కుమార్ తెలిపారు. కలిదిండి వైపు నుంచి గుడివాడ వైపు వెళ్లే వాహనాలు కోరుకొల్లు, చిగురుకోట, ముదినేపల్లి మీదుగా దారి మళ్లించినట్లు తెలిపారు. బంటుమిల్లి వైపు నుంచి గుడివాడ వచ్చే వాహనాలు గుడ్లవల్లేరు మీదుగా వెళ్లాల్సి ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులకు మాత్రం మినహాయింపు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీరాముడికి లక్ష తులసీ పూజ

ముదినేపల్లిరూరల్: స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి లక్షతులసీ పూజ, శాంతిహోమం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం, ధనుర్మాసం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బృందావనం శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యాన లక్షతులసీ పూజ, శాంతి హోమం వైభవంగా నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం

ముదినేపల్లి రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించారు. సీఆర్పీ గౌతమ్ కుమార్ ఆధ్వర్యాన మండలంలోని పలు గ్రామాల్లో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, బియ్యంతో పాటు బెల్లం, పసుపు, కారం వంటి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించారు. వీటిపై ప్రజలు మక్కువ చూపుతున్నారని, డిమాండ్‌కు తగ్గట్టు గిరిజన కార్పొరేషన్ షాపుల నుంచి ఉత్పత్తులను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నామని సీఆర్పీ గౌతమ్‌కుమార్, ఐసీఆర్పీ అనూష తెలిపారు.